క్లుప్తంగా

నివాళి



నంజిరెడ్డి మృతదేహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి టౌన్: కొత్తచెరువు మండలం తలమర్ల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు నంజిరెడ్డి (80) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. నంజిరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం కొత్తచెరువు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆకుల మల్లికార్జున నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



విద్యార్థినికి నగదు బహుమతి అందజేస్తున్న దృశ్యం

అమడగూరు: మండలంలోని మహమ్మదాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మస్తాన్ రెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రస్టు సభ్యులు విశ్వనాథరెడ్డి, నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో 3వ తరగతి నుంచి 10 వరకూ వివిధ సబ్జెక్టులు, క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదుతో పాటు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనాథ్, ఉపాధ్యాయులు కృష్ణమోహన్, రవీంద్ర, రామాంజులు, వెంకటరమణ, ఆంజినేయులు, నాగరాజు, సిరాజున్నిసా, రామాంజనేయులు, చెన్నకేశవులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ చూపుతున్న విద్యార్థులు

నల్లమాడ: రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం కనుముక్కల లక్ష్మన్న మాట్లాడుతూ.. కదిరి యుటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 58 మంది పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని, పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల గౌరవాధ్యక్షుడు అయూబ్‌బాషా పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణీ



జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తున్న దృశ్యం

బత్తలపల్లి: బత్తలపల్లి, పోట్లమర్రి, గుమ్మల్లకుంట తదితర గ్రామాల్లో శనివారం రామసేవకులు ఇంటింటికీ వెళ్లి అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. తొలుత బత్తలపల్లి శివాలయంలో అక్షింతలకు పూజలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ప్రజలకు అక్షింతలు అందజేశారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో రామ మందిరం ప్రారంభం తరువాత ప్రతి ఒక్కరూ వారి పూజ గదిలో ఐదు దీపాలను వెలిగించి అక్షింతలను పూజించుకుని ఇంట్లో భద్రపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ మండల అధ్యక్షులు సాకే గోపాల్, యోగానందాచారి, రామాంజనేయులు, కొంకా గంగాధర్, మధుసూదన్, శేఖర్, నారాయణస్వామి, నాగరాజు, చిన్న పెద్దన్న, మాధవి, బిల్లే సూరి తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో పోటెత్తిన ఖాద్రీ



దీపాలు వెలిగిస్తున్న మహిళలు

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. కదిరి పరిసరాల ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక, చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఖాద్రీశుడిని దర్శించుకున్నారు. మహిళలు దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ప్రసాదం అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పండుగలా పింఛన్ల పంపిణీ



నల్లచెరువులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి



నసనకోటలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి



ధర్మవరం 36వ వార్డులో పింఛన్ అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

- పలుచోట్ల సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకాలు
- జగనన్నను మరోసారి సీఎంగా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పిలుపు

నల్లచెరువు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గత సార్వత్రిక ఎన్నికల్లో విడతల వారీగా అవ్వాతాతలకు రూ.3 వేల వరకూ పెంఛన్ పెంచుతామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లను రూ.3 వేలకు పెంచారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయంలో పింఛన్ల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము అందజేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం జగనన్న రాష్ట్ర ప్రజల అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. అవ్వాతాతల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా ఇప్పటి వరకూ ఇచ్చిన రూ.2,750కి మరో 250 కలిపి నేడు రూ.3 వేలు అందజేస్తున్నారన్నారు. ప్రతి నెలా 1వ తేదీన సూర్యోదయం కాక ముందే వలంటీర్లు అవ్వాతాతలకు ఇంటి వద్దనే పింఛన్లు అందజేస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ ఇటువంటి పరిస్థితి లేదన్నారు. టీడీపీ నాయకుడు చంద్రబాబు ఎలక్షన్ల ముందు ఉచిత తప్పుడు హామీలతో మళ్లీ మన ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. చంద్రబాబును నమ్మే పరిస్థితి లేదన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్న జగనన్నకు మనందరి అండదండలు ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, ఎంపీడీఓ శకుంతల, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, సర్పంచులు పంచరత్నమ్మ, శ్రీనాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవి కుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మీదేవి, సుమియా, నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, డైరెక్టర్ ఆదిమూర్తి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, సచివాలయాల కన్వీనర్ డాక్టర్ శంకర్, నాయకులు రఫీ, సానే హరినాథ్‌రెడ్డి, వై.రమణారెడ్డి, నాగభూషణ, రమణారెడ్డి పాల్గొన్నారు.

పింఛన్ సంబరాలు..

గాండ్లపెంట: మండల పరిధిలోని జీనులకుంటలో గృహసారథి నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో పింఛన్‌దారులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే సోమాలగొంది గ్రామంలో ఆర్బీకే మండల చైర్మన్ వైవీ శంకర్‌నాయుడు ఆధ్వర్యంలో పింఛన్‌దారులు ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆనందోత్సాహాలతో రూ.3 వేల పింఛన్ అందుకున్నారు. కార్యక్రమంలో సోమాలగొంది గ్రామ వలంటీర్లు మేకల శివప్రసాద్, పంచాయతీ వార్డు సభ్యుడు అమృతనాయుడు, వైవీ రమణప్ప, గృహసారథులు శ్రీనివాసులు, రామనర్సు పాల్గొన్నారు.

పింఛన్‌దారుల జీవితాల్లో వెలుగులు

తాడిమర్రి: అవ్వాతాతల ఇంటి ముంగిటకు పింఛన్లు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు దక్కిందని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక గ్రామ సచివాలయంలో ఎంపీడీఓ విజయలక్ష్మి అధ్యక్షతన శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయ నాయకుల సిఫార్సులు, లంచాలకు తావులేకుండా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చర్మకారులకు అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేస్తోందన్నారు. ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సీఎం జగన్ పింఛన్‌దారులకు రూ.3000 పెంచారని కొనియాడారు. పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో ప్రజల ఇంటి ముంగిటకే వైద్య సదుపాయం కల్పించారన్నారు. ప్రజా అభివృద్ధికి పాటు పడుతున్న సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వడ్డి గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బీసాని లింగమ్మ, సచివాలయ మండల కన్వీనర్లు అల్లే సాయినాథ్‌రెడ్డి, మల్లప్పగారి మాధవరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజనేయులు, నాయకులు సల్లాపురం బాల రమణారెడ్డి, మదమంచి మల్లికార్జున నాయుడు, సిద్దే ఆదిరెడ్డి, మారక శివారెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు బాబా ఫక్రుద్దీన్, సర్పంచులు పుల్లయ్య, వెంకటనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

తనకల్లు: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం పెంచిన పింఛన్ డబ్బును లబ్ధిదారులకు వలంటీర్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లను రూ.3 వేలకు పెంచడం హర్షణీయమని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

అవ్వాతాతల మోములో ఆనందం

ధర్మవరం అర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, వార్డు సచివాలయాల కన్వీనర్ మాసపల్లి సాయికుమార్ తెలిపారు. పట్టణంలోని 9వ వార్డు లింగశెట్టిపాళ్యం వీధిలో శనివారం వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ నవరత్నాల పథకాలను అమలు చేస్తూ పింఛనుదారులకు రూ.3 వేల పింఛన్ పెంచడం హర్షణీయమన్నారు. జగన్‌కు ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని మార్కెట్ ఆవరణలో శనివారం పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కవిరాజు, సర్పంచ్ లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, నాయకులు చంద్రాయుడు, భాస్కర్, సేవే నాయక్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని గరుడంపల్లి గ్రామంలో శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. లబ్ధిదారులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, గురుమూర్తి, నరసింహులు, కృష్ణయ్య, సూర్యనారాయణ, శంకర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



గాండ్లపెంట మండలం జీనులకుంటలో లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న దృశ్యం



తనకల్లు మండలం టీ.సదుంలో..



తాడిమర్రిలో పింఛన్ అందజేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి



ధర్మవరం పట్టణంలోని లింగశెట్టిపాళ్యం వీధిలో పింఛన్ ఇస్తున్న ప్రజాప్రతినిధులు



ధర్మవరం మండలం గరుడంపల్లిలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం



ముదిగుబ్బలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వృద్ధురాలు

పేరూరు డ్యాంకు నీళ్లిచ్చిన చరిత్ర వైఎస్సార్‌సీపీదే

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రామగిరి: దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందించారని, పార్టీలు, కులమతాలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందేలా చేస్తున్నారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. టీడీపీ హయాంలో ప్రజా సంక్షేమాన్ని పట్టించుకున్న పాపానపోలేదని, పరిటాల సునీత కుటుంబం దోచుకొని దాచుకోవడమే పనిగా పెట్టుకొందన్నారు. వారి హయాంలో దోపిడీ పాలన సాగిందని, పేరూరు డ్యాంకు హంద్రీనీవా నుంచి నీరు తెచ్చిన చరిత్ర వైఎస్సార్ సీపీదేనన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని చెరువులను నింపినట్లు తెలిపారు. శనివారం మండలంలోని ఎంసీపల్లి, పెద్ద కొండాపురం, పేరూరు, నసనకోట, రామగిరి, పోలేపల్లి, కుంటిమద్ది, గంతిమర్రి పంచాయతీల్లో పింఛన్ల పెంపు కార్యక్రమంలో అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలకు రూ.3వేలు పింఛన్ అందించారు.

పేదల దరికే సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రూ.500 పింఛన్ వచ్చేదన్నారు. నేడు వలంటర్ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రతి ఇంటికీ వేకువ జామునే పింఛన్ అందిస్తున్నట్లు తెలిపారు. కొన్నేళ్లుగా పరిటాల కుటుంబ సభ్యులు మంత్రులు, ఎమ్మెల్యేలుగా పదవులు అనుభవిస్తూ, ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. గతంలో వర్షాలు రాక, పంటలు పండక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. ఎన్నికల సమయంలో టీడీపీ వారు గ్రామాల్లో తిరుగుతూ ప్రజలను రెచ్చగొడుతున్నారేగానీ పేదలకు చేసిందేమీలేదన్నారు. మండలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారని, ఇక్కడ వారు చెప్పిందే చట్టం అనేవిధంగా చేసేవారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మీనుగ నాగమ్మ, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి, సర్పంచులు నాగరాజు, రాజేష్, నరేంద్ర, రామ్మూర్తి, సిద్దన్న ఓబిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, జయచంద్రారెడ్డి, మల్లికార్జున, రామలింగారెడ్డి, జేష్ట రామయ్య, అనిల్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సామాజిక విప్లవం

- కదిరి సమన్వయకర్త మక్బూల్ అహమ్మద్



కేకే నారాయణరెడ్డిని సన్మానిస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్

కదిరి: రాజకీయాల్లో సామాజిక విప్లవం వైఎస్సార్‌సీపీలోనే చూస్తున్నామని ఇతర పార్టీల నాయకులు సైతం చెబుతున్నారని వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. శనివారం మాజీ మంత్రి మహమ్మద్ షాకీర్‌తో కలిసి నియోజకవర్గంలోని పలు మండలాల్లో పర్యటించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీలకు వైఎస్సార్‌సీపీ పెద్దపీట వేస్తోందన్నారు. టీడీపీలో చంద్రబాబు తన సామాజిక వర్గానికి మాత్రమే ప్రాధాన్యత కల్పిస్తూ అణగారిన వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని విమర్శించారు. బాబు గత పాలన చూస్తే ఏనాడూ ముస్లిం మైనార్టీలకు తగిన ప్రాధాన్యత ఇచ్చిన పాపాన పోలేదన్నారు. చంద్రబాబు గతంలో తన మంత్రివర్గంలో ముస్లిం మైనార్టీ శాఖ కూడా ముస్లింలకు కేటాయించలేదని గుర్తు చేశారు. మైనార్టీ వర్గానికి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎమ్మెల్సీలు, ఉప ముఖ్యమంత్రి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా వైఎస్సార్‌సీపీ అవకాశం ఇచ్చిందని తెలిపారు.

చంద్రబాబు అబద్ధం–జగన్ నిజం

చంద్రబాబు పేరు చెప్పగానే అబద్ధాలని, సీఎం జగన్ పేరు వినగానే జనమంతా నిజం అనే విషయం ప్రతిపక్షాలు సైతం చెబుతున్నాయని మక్బూల్ పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు జగనన్న ప్రజలకిచ్చిన హామీలన్నీ దాదాపుగా నెరవేర్చారన్నారు. కానీ చంద్రబాబు తన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు గానీ, ఆ పార్టీ నాయకులకు కూడా కనబడకుండా మాయం చేసిన మాయగాడని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డితో పాటు పార్టీకి చెందిన ఇతర ముఖ్య నాయకులందరినీ కలుపుకుని ప్రచారం నిర్వహిస్తామన్నారు. అంతకుముందు కదిరి మండలం కోటన్నగారిపల్లిలో సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు కేకే నారాయణరెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి సన్మానించారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

చెన్నేకొత్తపల్లి: మండలంలో ఆదివారం జరగనున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హాజరవుతారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నర్సిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం మేడాపురం, వెంకటాంపల్లి, చెన్నేకొత్తపల్లి, న్యామద్దల గ్రామాల్లో పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి



మాట్లాడుతున్న తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి

కనగానపల్లి: రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని నియోజకవర్గ నాయకుడు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రం కనగానపల్లిలో ఆయన వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు రాబోతున్నాయన్నారు. ఇందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తెచ్చి, తిరిగి రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం వచ్చేలా అందరూ కృషి చేయాలన్నారు. సోమవారం మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథ రెడ్డి, నాయకులు నాగముని, గంగుల సుధీర్‌రెడ్డి, రమణారెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు మద్దతివ్వండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి: రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో ప్రజలకు మంచి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతివ్వండి. లాస్ట్ చాన్స్ అంటూ మభ్యపెట్టే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుని చిత్తుగా ఓడించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని మాల్యవంతం పంచాయతీ పరిధిలోని వెంకటగారిపల్లి, అనంతసాగరం, చీమలనాగేపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలబడాలని కోరారు. భావితరాల బంగారు భవిత కోసం రాష్ట్రంలో 30 ఏళ్ల పాటు సీఎం పాలన చేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మితే ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అన్యాయం జరుగుతుందన్నారు. పేదలు ఆత్మస్థైర్యంతో జీవించే పరిస్థితి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఉందని పేర్కొన్నారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లోని స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, వైస్ ఎంపీపీ సాకే పార్వతి, గజ్జెల వెంగళరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సాలక్కగారి శ్రీనివాసులు, ఆదెప్ప, వెంకటరాముడు, బోయపాటి సూరి, శేఖర్, పక్కీరప్ప, పోతలయ్య, నాగరాజు, అరవిందరెడ్డి, శ్రీరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, అనంతరెడ్డి, పురుషోత్తంరెడ్డి, గోపాల్‌రెడ్డి, సింగమనేని వెంకటేష్, సింగమనేని సూరి, కుంటాల కాటమయ్య పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి

ధర్మవరం: అర్హత కలిగిన వారందరికీ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వార్డు సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలోని 36వ వార్డు సచివాలయం వద్ద శనివారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు నీలూరి ప్రకాష్, కౌన్సిలర్ చింతా యల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నా ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. పేదల బతుకులు మార్చాలని జగన్ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. చివరికి పార్టీలు, మతాలు, కులాలు చూడకుండా టీడీపీ నాయకుల ఇళ్లకు కూడా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇళ్లులేని నిరుపేదలు ఉండకూడదనే జగనన్న కాలనీల్లో ఇళ్లు మంజూరు చేశారని తెలిపారు. ఈ పథకాలు మళ్లీ రావాలంటే జగన్‌ను మరోసారి సీఎంగా గెలిపించుకోవాలని వివరించారు. అనంతరం వార్డులో చేసిన అభివృద్ధి పనుల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ పార్టీ జెండాను ఎగురవేసి ఇంటింటా తిరుగుతూ ప్రజలకు జగన్ పాలనపై అవగాహన కల్పించారు. పింఛనుదారులకు నూతనంగా పెంచిన రూ.3 వేలు పింఛన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గజ్జల శివ, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జ్‌లు చాంద్‌బాషా, బాలం గోపాల్, కో–ఆప్షన్ సభ్యులు ఖరీమ్, నాయకులు ఇదయ్‌తుల్లా పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వాల్మీకి విగ్రహ ప్రతిష్ట



విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న వాల్మీకులు

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని పోతుకుంట బీసీ కాలనీలో శనివారం వాల్మీకి మహర్షి విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించారు. విగ్రహ ప్రతిష్ట ప్రాంతంలో ప్రత్యేక అలంకరణ చేశారు. బీసీ కాలనీలో మహిళలు రంగు రంగుల ముగ్గులు వేయడంతో పండుగ వాతావరణం నెలకొంది. వీధులను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అనంతరం సర్పంచ్ దంపతులు అంగజాల నాగవేణి, అంగజాల రాజు, తలారి వెంకటలక్ష్మి, నులక రామయ్య తదితరులు వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున వాల్మీకులు తరలివచ్చారు.

ఆర్థికసాయం అందజేత

కదిరి అర్బన్: మండల పరిధిలోని కే.బ్రాహ్మణపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్ సీపీ కార్యకర్త వెంకటరమణకు నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ కుమారుడు అఖిల్ సయ్యద్ రూ.10 వేల ఆర్థికసాయం చేశారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా ఆదుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఖుర్షిద్, నాయకులు పవన్‌కుమార్, ఇర్షాద్ పాల్గొన్నారు.

కందిలో పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి: మండలంలోని మాల్యవంతం, అనంతసాగరం, తంబాపురం గ్రామాల్లో శనివారం కంది పంటలో అధికారులు పంటకోత ప్రయోగాలు చేపట్టారు. మాల్యవంతం గ్రామంలోని 541–2 సర్వే నంబర్‌లో నారాయణ, అనంతసాగరం గ్రామంలో 490–1 సర్వే నంబర్‌లో ఈశ్వరయ్య, తంబాపురంలో గ్రామంలో సర్వే నంబర్ 8–3లో సాకే నారాయణమ్మ సాగు చేసిన కంది పంటలో ప్రభుత్వ నిర్దేశిత కొలతల మేరకు పంటను తొలగించారు. ఏఎస్‌ఓ డాక్టర్ లక్ష్మీనరసింహశర్మ ఆధ్వర్యంలో వీఏఎస్ లావణ్యలత, వీఏఏ సునీత పంట దిగుబడికి లెక్కించారు. డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పంటకోత ప్రయోగాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ ఉపేంద్రరెడ్డి పాల్గొన్నారు.

శబరిమలకు తరలిన మాలధారులు

బత్తలపల్లి: మండలంలోని అప్పరాచెరువు గ్రామంలో శనివారం 50 మంది అయ్యప్ప మాలధారులు శబరిమల తరలివెళ్లారు. అంతకుముందు అయ్యప్ప స్వామి ఆలయంలో వారు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం ఇరుముడి కట్టుకుని భక్తిగీతాలు ఆలపిస్తూ శబరిమల వెళ్లారు. అయ్యప్ప మాలధారుల బంధువుల రాకతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.